మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :251 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 09-02-2025 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## జనశక్తి అత్యంత శక్తివంతమైనది..



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జెండా ఎగిరింది.. 27 ఏళ్ల తర్వాత కాషాయ పార్టీ దేశ రాజధానిలో తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది.. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు.. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు.. చివరకు అదే జరిగింది.. ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అనుకున్నారు ఆ పార్టీ నేతలు.. కానీ.. అసలు పోటీ కూడా ఇవ్వలేకపోయింది.. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీలో బీజేపీ 47 సీట్లలో ఆధిక్యంలో ఉండగా.. ఆమ్ ఆద్మీ పార్టీ 23 స్థానాల్లో ముందంజలో ఉంది.. కాగా.. ఢిల్లీలో బీజేపీ తిరుగులేని విజయాన్ని నమోదు

2లో

# కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియకు బ్రేక్..





తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. గ్రామసభల్లో దరఖాస్తు చేయని వాళ్లంతా మీ సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. కొత్తరేషన్ కార్డులతోపాటు.. ప్రస్తుతం రేషన్ కార్డుల కలిగి.. కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామాలో మార్పులు, చేర్పులకి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. గతంలో ప్రజాపాలన సదస్సులు.. ఈ మధ్య గ్రామ, వార్డు సభల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమంలోనూ దరఖాస్తులొచ్చాయి. లేటెస్ట్‌గా మీ సేవా కేంద్రాల్లో అప్లికేషన్లు స్వీకరించాలని.. డూప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌర సరఫరాల శాఖ భావించింది. మీ సేవా కేంద్రాల్లో కొత్త ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల స్వీకరణను వెంటనే ప్రారంభించాలని ఆదేశించింది.దీంతో చాలామంది రేషన్ కార్డుల కోసం మీ సేవా కేంద్రాలకు క్యూ కట్టారు. అయితే వారిలో కొంతమందికి నిరాశ మిగిలింది. అప్లికేషన్లు స్వీకరించడం లేదని.. ఇంకా రేషన్ కార్డుల పోర్టల్ ఓపెన్ కాలేదన్న సమాధానం వచ్చింది. దీంతో చాలామంది నిరాశతో వెనుదిరిగారు. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసినట్లు వార్తలు వచ్చాయి.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించినట్లు వార్తా కథనాలు ప్రసారమయ్యాయి.. అయితే.. తాము ఆ ఆదేశాలు ఇవ్వలేదని ఈసీ క్లారిటీ ఇచ్చింది. ఈ వార్తల్లో నిజం లేదంటూ చెప్పింది.అయితే ఎమ్మెల్సీ ఎన్నికల ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకునేందుకు పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో చాలా మంది దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

### ఢిల్లీలో మరోసారి హస్తం పార్టీకి

# తీవ్ర పరాభవం..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరింది. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఎటొచ్చి ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు. అయితే ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అని ఆ పార్టీ నేతలు, శ్రేణులు ఆశపడ్డాయి. కానీ అలా ఆశించిన వారికి మరోసారి నిరాశ తప్పలేదు.పూర్వ వైభవాన్ని చాటుకునే పరిస్థితులు లేకున్నా, కనీస 10 స్థానాలనైనా గెలుచుకునేలా చివరి దశ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కానీ గతంతో పోల్చితే కొద్దిగా ఓట్ల శాతం పెరగడం మినహా ఆ పార్టీకి సంతృప్తినిచ్చిన అంశం ఇంకొకటి లేదనే చెప్పాలి. 1998 నుంచి 2013 వరకు వరుసగా 15 ఏళ్లపాటు ఢిల్లీని కాంగ్రెస్ పాలించింది. అందుకే ప్రస్తుత ఎన్నికల్లో కనీస ఖాతా తెరవాలని గట్టి పట్టుదలగా వ్యవహరించింది. 2008లో 48శాతం ఓట్లతో 43 సీట్లు సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ 2013లో 24.70 శాతం సీట్లతో

2లో



# ఢిల్లీ లిక్కర్ స్కామ్

## తెలంగాణ వరకు వచ్చింది:



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది.. 27 ఏళ్ల తర్వాత తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది. 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 48 సీట్లలో ముందంజలో ఉండగా.. ఆప్ 22 స్థానాల్లో ముందంజలో ఉంది.. కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేదు.. దీంతో కాషాయ పార్టీ సంబరాలు అంబరాన్నంటాయి.. ఢిల్లీలో ఫలితాలు, బీజేపీ ఘన విజయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. లిక్కర్ స్కామ్‌కు పాల్పడిన వారిని ప్రజలు ఓడించారన్నారు. తెలంగాణ ప్రజల తరపున ఢిల్లీ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ అక్కడికే పరిమితం కాలేదన్నారు. ఈ స్కామ్ తెలంగాణ వరకు వచ్చిందంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు ప్రజలు ఉన్న నియోజకవర్గాలన్నింటిలో బీజేపీ ఘన విజయం సాధించిందని.. కేంద్ర

2లో

### ఢిల్లీ ఎన్నికల ఫలితాలు రేవంత్ రెడ్డికి

# గుణపాఠం

హైదరాబాద్: ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత

2లో



# స్థానిక ఎన్నికల నగరా.. స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం





హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ , స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది.జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

# కాంగ్రెస్ ఘోర పరాజయంలో వారిద్దరి పాత్ర..

హైదరాబాద్: ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు.ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు.

2లో



## ఇకపై చుక్కేసి రోడ్డెక్కితే పులుసు కారిపోద్ది..

హైదరాబాద్, ఫిబ్రవరి 8: తెలంగాణ రాష్ట్రంలో మద్యం సేవించి వాహనం నడువుతున్న వాహనదారులకు కోర్టులు జరిమానాలతో పాటు జైలు శిక్షను సైతం విధిస్తున్నాయి. ఇటీవల కాలంలో మద్యం సేవించి వాహనం నడిపిన పలువురిని నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోర్టు ముందు హాజరు పరిచారు. వీరిలో 17 మంది మందుబాబులు ఉండగా, ఆరుగురు మందుబాబులకు రెండు రోజులపాటు జైలు శిక్ష విధించింది. మరో 11మందికి ఒక్కొక్కరికి రూ. 15,500

2లో

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలు.. రాహుల్‌పై కేటీఆర్ మాస్ సెటైర్లు



ఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మాస్ సెటైర్లు గుప్పించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కేటీఆర్ ట్వీట్ చేశారు. కంగ్రాట్స్ రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

2లో

# జనశక్తి అత్యంత శక్తివంతమైనది..

చేసుకోవడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. అభివృద్ధి, సుసంపన్న పాలన గెలిచిందంటూ పేర్కొన్నారు.ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, అభివృద్ధి, సుసంపన్న పాలన గెలిచిందని ట్వీట్ చేశారు ప్రధాని మోదీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేసింది. ఆప్ ప్రభంజనానికి చెక్ పెడుతూ బీజేపీ ఢిల్లీ పీఠాన్ని అధిరోహించేందుకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా పీఎం మోదీ ట్విట్టర్ వేదికగా ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జనశక్తి సర్వోన్నతం.. అభివృద్ధి గెలిచింది, సుసంపన్న పాలన గెలిచింది. ఢిల్లీలోని నా అన్నదమ్ములూ, అక్కచెల్లమ్మలకు చారిత్రక విజయం అందించినందుకు నా వందనం.. అభినందనలు అంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు. మీరు అందించిన అపారమైన ఆశీర్వాదం, ప్రేమకు హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ట్వీట్ లో పేర్కొన్నారు. ఢిల్లీలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు, ఇక్కడి ప్రజల జీవన విధానంలో ఎలాంటి లోటు లేకుండా పనిచేస్తాం.. ఇది మా హామీ అన్నారు. అదేవిధంగా.. అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో ఢిల్లీ కీలక పాత్ర పోషించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.కాగా.. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో సాయంత్రం సంబరాలు జరగనున్నాయి.. ప్రధాని మోదీ, అమిత్‌షా హాజరుకానున్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలు రేవంత్ రెడ్డికి గుణపాఠం

ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు.
రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ తెలంగాణ వరకు వచ్చింది:

మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడుతుందని.. ఢిల్లీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని కిషన్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో బీజేపీ విజయంపై ప్రధాని మోదీ, జేపీ నడ్డాకు కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.


## శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు డ్రగ్స్ నివారణ పై నాటక ప్రదర్శన




దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల 1 నుండి అయిదు తరగతుల విద్యార్థులు లీడ్ విద్యలో భాగంగా స్టూడెంట్ లీడ్ మానిటరింగ్ కార్యక్రమంలో ఈరోజు రామవరం,కొడకండ్ల,పాకాల గ్రామాలలో విలేజ్ ప్రోగ్రాం చేయడం జరిగింది, విద్యార్థినీ విద్యార్థులు డ్రగ్స్ నివారణ గూర్చి ఒక నాటిక ద్వారా తెలియజేశారు అలాగే చెట్లు,నీరు యొక్క ఆవశ్యకత, మొబైల్ ఫోన్స్ వాడకం,ప్లాస్టిక్ వాడకం నివారణ గూర్చి విద్యార్థులు చక్కగా నాటిక ల ప్రదర్శన ద్వారా గ్రామాల్లో ఉన్న ప్రజలకు జరిగింది, ఈ కార్యక్రమంలో.పాఠశాల ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వివాహ పత్రిక అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట్ల లక్ష్మీ యాదగిరి కుమారుడు అనిల్ కుమార్ వివాహం 13వ తారీకు సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పెళ్లి కార్డు అందజేసిన, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, ఎలా సుందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటి నరసింహులు, మాజీ సర్పంచ్ చింత యాదగిరి, బాష్పాక అబ్బయ్య, చింతపరుశరాములు, తదితరులు, పాల్గొన్నారు



# ఢిల్లీలో మరోసారి హస్తం పార్టీకి తీవ్ర పరాభవం..

7 సీట్లకు పరిమితమైంది. తర్వాత 2015 ఎన్నికల్లో 9.7 శాతం, 2020లో 4.3 శాతం ఓట్లు రాగా ఒక్క సీటును గెలవలేదు.అయితే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్‌కు 18శాతం ఓట్లు వచ్చాయి. ఈసారి దాన్ని కాస్త పెంచుకున్నా 5 నుంచి 10 స్థానాలు గెలువచ్చని లెక్కలు వేసుకుంది. అయితే ఆప్‌తో పొత్తు లేకపోవడం, ప్రధాన పోటీ మొత్తంగా బీజేపీ, ఆప్‌ల మధ్యే కొనసాగుతుండటంతో కాంగ్రెస్‌ను పట్టించుకునే వారే కరువయ్యారు. ఢిల్లీని పట్టి పీడిస్తున్న యమునా నది కాలుష్య అంశాన్ని రాజకీయ అస్త్రంగా మలుచుకునేందుకు రాహుల్‌గాంధీ స్వయంగా యమునాలో బోటులో పర్యటించారు. అయితే అది పెద్దగా ప్రభావం చూపలేదని ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది. ఢిల్లీని ప్రధాని మోదీ, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మొత్తంగా నాశనం చేశారని ఎన్నికల ప్రచారంలో ఆరోపించింది కాంగ్రెస్. లిక్కర్ మాఫియాలో ఆప్ పెద్దలు కూరుకుపోయిరని, శీష్ మహల్‌లో కేజ్రీవాల్ విలాసవంతమైన జీవితాన్ని గడిపారంటూ టార్గెట్ చేసింది. ఇక ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన విధంగానే గ్యారంటీ అమలును ఢిల్లీలోనూ ప్రకటించింది. 300 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థికసాయం, 'అందరికీ ఆరోగ్యం' పథకం కింద రూ.25లక్షల వరకు ఆరోగ్య బీమా, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి అనేక హామీలు ప్రకటించింది. ఈ హామీలన్ని కాంగ్రెస్ పార్టీ ఓట్ల శాతం స్వల్పంగా పెరగడానికి మాత్రమే పని చేశాయని ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది.

# కాంగ్రెస్ ఘోర పరాజయంలో వారిద్దరి పాత్ర..

అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలు.. రాహుల్‌పై కేటీఆర్ మాస్ సెటైరు

బీజేపీని గెలిపించిన రాహుల్‌కి కంగ్రాట్స్ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.తొలి గండం దాటితే తొంభై ఏళ్ల ఆయుష్షు అని పెద్దల మాట. అల్లుని కంపెనీల కోసం అదానీ పరిశ్రమల కోసం అన్నదమ్ముల ఆస్తుల పెంపు కోసం ఢిల్లీకి మూటల చేరవేత కోసం పేదల భూములు లాక్కునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్రలను ఎదుర్కొని లాఠీల దెబ్బలు తిని, చేతులకు బేడీలు వేసుకొని, నెలలపాటు చెరసాలల పాలైనా భూములను చెరబట్టడంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం పట్టువదలడం లేదు. పట్నంలో పేదల గూళ్లు, ఉపాధి కేంద్రాలు పాలడబ్బాలు, చెప్పుల దుకాణాలు... పల్లెల్లో పేదల భూములు పల్లెల్లో గరీబోళ్ల ఇండ్లు పంటపొలాలు, పచ్చని పైర్లలో రేవంత్ అధికారుల స్వైర విహారం... కాదేది అణచివేతకు అనర్హం కాదన్నట్టు.. తెలంగాణలో సాగుతున్న కాంగ్రెస్ పాలన. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఏడాది కాలంగా ఏం జరుగుతున్నదో తెలియని పరిస్థితి.. దినదిన గండంగా తెలంగాణం. ఎట్లుండే తెలంగాణ.. ఎట్లాయే తెలంగాణ" అని కాంగ్రెస్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇకపై చుక్కేసి రోడ్డెక్కితే పులుసు కారిపోద్ది..

జరిమానా విధించింది. ఏడుగురికి విధించిన జైలు శిక్షలో ఖానాపూర్‌కు చెందిన సంతోష్, షేక్ ఉన్నారు. మిట్టపల్లి నుంచి అనిల్, డిచ్పల్లి నుంచి మరో ముగ్గురికి జైలు శిక్ష విధించింది. మద్యం సేవించి ఎవరు కూడా వాహనం నడపవద్దని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. మద్యం తాగి వాహనం నడపటంతో వారి జీవితాలతో కాకుండా ఇతరుల జీవితాలను సైతం చిదిమేస్తుందంటూ హెచ్చరించారు.
అయితే మద్యం తాగి వాహనం నడిపిన వారిని పోలీసులు నేరుగా అరెస్టు చేయరు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న క్రమంలో వారికి పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షలు సమయంలో %దీూజ% మోతాదు శాతాన్ని బట్టి వారికి శిక్షలు ఖరారు అవుతాయని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. 35 శాతానికి మించి మోతాదు శాతం చూస్తే ఫైన్ లేదా జైలు శిక్ష పడుతుందంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారు. రెండు బీర్లు తాగితే 60 శాతం నమోదయ్యే అవకాశం ఉందని నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో మోతాదుకు నుంచి మద్యం తాగి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయినవారిపై మర్డర్ కేసు కూడా నమోదు అయ్యే అవకాశం ఉంది. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి ఆక్సిడెంట్ జరిగిన సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతే తాగి వాహనం నడిపిన డ్రైవర్ పై అటెంప్ట్ టూ మర్డర్ కేసును పోలీసులు నమోదు చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో వారి డ్రైవింగ్ లైసెన్సులను సైతం సస్పెండ్ చేయాలని ట్రాఫిక్ పోలీసులు ఆర్టీఏ అధికారులకు సూచిస్తున్నారు. ఇలా ప్రతి ఏటా వందల మంది మద్యం బాబుల డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండ్ అయినట్లు తెలిపారు.

## శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిని పరిశీలించిన జర్నలిస్టు నాయకులు...



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) శేరిలింగంపల్లి మండల పరిధిలోని జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని శనివారం టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు పరిశీలించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో కొంతమంది అక్రమంగా ప్రవేశించి గది నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకున్న జర్నలిస్టు నాయకులు శనివారం సదరు భూమిని పరిశీలించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి కృషితో చందానగర్ లోని సర్వే నెంబరు 174 లో ఒక ఎకరా స్థలాన్ని గతంలోనే ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా సదరు స్థలంలో జర్నలిస్టులు ఏడాది క్రితం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శుక్రవారం ఓ వ్యక్తి సదరు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గదినిర్మానం చేపడుతున్నాడని తెలుసుకున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా,ప్రెస్ క్లబ్ నాయకులు వెనువెంటనే స్పందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి పనులను నిలుపుదల చేయించారు. ఈ మేరకు శనివారం ఉదయం స్థానికంగా పర్యటించి జర్నలిస్టుల ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి సంకల్పంతో సంవత్సరం క్రితమే జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం చందానగర్ సర్వేనెంబర్ 174లో 1 ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్, మట్టి ఫిల్లింగ్ పనులను సోమవారం నుండి అధికారికంగా చేపడుతామని తెలిపారు. ఈ విషయమై సంబంధిత అన్ని శాఖల అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు గౌరవ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి. సాగర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎండి.ఖదీర్,జర్నలిస్టులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న జరుగు మహాధర్నాను విజయవంతం చేయండి - పులుసు సత్యం

నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి 08) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కు నిరసనగా హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద ఫిబ్రవరి 10న జరుగు మహాధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం అన్నారు. శనివారం నాగారం మండల సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బిజెపి కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని, పేద కార్మిక కర్షకు లను నిరాశపరిచిందని, ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. అదేవిధంగా నాగారం మండలంలోని అంతర్గత రోడ్లన్నీ దెబ్బ తిన్నాయని, కొత్త రోడ్లు వేయాలని, వర్ధమానుకోట నుండి తుంగగూడెం వరకు రోడ్డును వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు గూడెపురి వెంకటేశ్వర్లు, పంది మల్లయ్య,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎస్ఐ ఆంధ్రేయ దేవాలయ 4 వ వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధన వేడుకలు




**నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి 8 )** నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలోని సిఎస్ఐ ఆంధ్రేయ దేవాలయ నాలుగవ వార్షికోత్సవ కృతజ్ఞత ఆరాధన వేడుకలు క్రైస్తవ సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా డయాసిస్ మినిస్టీరియల్ సెక్రెటరీ, పాస్టేట్ గ్రూప్ చైర్మన్ రెవరెండ్ డి.పురుషోత్తం హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నాలుగవ వార్షికోత్సవ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి రేవ్ జయరాజ్, వినీల్ జాయ్, ప్రసన్న,గ్రూప్ సెక్రటరీ కడారి సోమయ్య, పాస్టేట్ సెక్రటరీ జక్కుల రాజు, కంచి యాకయ్య, పవిడిమర్రి వెంకన్న, గుండ్ల సాయిబాబు, గుండ్ల వీరస్వామి, సైదులు, దాసరి ముత్తయ్య, కంచి సుజాత, గుండ్ల సుజాత, గుండ్ల కోమమ్మ, సౌజన్య, వెన్నెల, రజిత, గ్రామ సంఘస్తులు, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పలలో బిజెపి విజయోత్సవ సంబరాలు

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించిన సందర్భంగా




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల బిజెపి అధ్యక్షుడు పెద్దగౌని రాజు ఆధ్వర్యంలో, దేవరుప్పుల ప్రధాన చౌరస్తాలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఈ విజయం మోడీ అభివృద్ధి పాలనకు నిదర్శనం ఆమ్ ఆద్మీ పార్టీ మరియు కాంగ్రెస్ అవినీతి అసమర్థత పాలన వల్ల ఢిల్లీ ప్రజలు ఈ రెండు పార్టీలను ఓడించారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ , జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ , ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన గుంటి అజయ్ , మండల సీనియర్ నాయకులు, గోలి ఉప్పల్ రెడ్డి, మడికొండ మహేష్ , ఇల్లేందులు భాస్కర్ మడికొండ మహేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కాసాని నారాయణ మృతదేహానికి నివాళు లర్పించి ఆర్థిక సాయం అందజేత



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు,మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో.దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాసాని నారాయణ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసరపు ధర్మారెడ్డి , వారితో పాటు దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షులు పులిగిళ్ళ వెంకన్న యాదవ్ , గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ,మండల నాయకులు , గ్రామ నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పదో తరగరతి ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్ ముద్రణ



హైదరాబాద్, ఫిబ్రవరి 8: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మర్చి 21వ తేదీ నుంచి ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులు ముమ్మరంగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మరోవైపు విద్యాశాఖ ప్రశ్నపత్రాలు ఒకవేళ లీకేజీలకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా టెన్త్ ప్రశ్నాపత్రాలపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించనున్నట్లు విద్యాశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. ఒక వేళ ఏదైనా పరీక్ష కేంద్రం నుంచి ప్రశ్నాపత్రం లీకైతే వెంటనే ఏ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వచ్చాయో తెలుసుకొని చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.ఇందుకోసం ప్రశ్నపత్రాలపై క్యూఆర్ కోడ్‌తోపాటు ప్రతి ఒక్కదాని ప్రశ్నాపత్రంపై సీరియల్ నంబరు కూడా ముద్రించనుంది. ఈ విషయాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు నిర్ధారించారు. ప్రభుత్వ పరీక్షల విభాగం మాత్రం ఆ వివరాలు గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుంది. ఇప్పటికే ఇంటర్ హాల్‌టికెట్లు విడుదల కాగానే వారిచ్చిన మొబైల్ నంబర్లకు వెంటనే మెసేజ్ అందేలా ఇంటర్ బోర్డు చర్యలు తీసుకుంది. అంటే అందులోని లింక్‌ను క్లిక్ చేస్తే హాల్‌టికెట్ ప్రత్యక్షమవుతుందన్నమాట. విద్యార్థులకు కూడా వెంటనే పరీక్ష కేంద్రం వివరాలు తెలుస్తాయి. ఇదే మాదిరి పదో తరగతి విద్యార్థులకు ఏర్పాట్లు చేయాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ పరీక్షల విభాగం కాలానుగుణంగా మారటం లేదన్న విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఈ క్రమంలోనే స్పందించిన పరీక్షల విభాగం ఆన్‌లైన్‌లో ఫీజులు కట్టించుకుంది. అలాగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్‌లెట్ ఇవ్వాలని కూడా నిర్ణయించింది. కాగా ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5.25 లక్షల మంది హాజరుకానున్నారు. ఏదైనా కేంద్రంలో పరీక్ష పేపర్లు లీకైతే వెంటనే గుర్తించడంతోపాటు, అసలు లీకులు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం కూడా ముఖ్యమని ప్రధానోపాధ్యాయులు సూచిస్తున్నారు. పరీక్ష ప్రారంభానికి ముందే ప్రశ్నపత్రం బయటకు వస్తే లీకైందని, పరీక్ష ప్రారంభం తర్వాత బయటకు వస్తే లీకు కాదని చెప్పడం సరికాదని, అసలు పరీక్ష ముగిసే లోపు ప్రశ్నపత్రం బయటకు రావడమే నిబంధనలకు విరుద్ధమని అంటున్నారు. ఈసారి గ్రేడింగ్‌కు బదులు మార్కుల విధానం అమలు చేయనున్న క్రమంలో తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలన్న ఉద్దేశ్యంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎంతకైనా తెగించవచ్చనే ఆందోళనలు సైతం వ్యక్తమవుతున్నాయి. వీటి నివారణకు సమస్యాత్మక పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా పర్యవేక్షించాలన్న సూచనలు వస్తున్నాయి. ఈ క్రమంలో మహారాష్ట్రలోని పది, ఇంటర్ బోర్డులు సమస్యాత్మక పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడాన్ని గుర్తు చేస్తున్నారు.

# ఘట్కేసర్ లో బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు



**ఘట్కేసర్ ఫిబ్రవరి 8 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో నీ అంబేద్కర్ కూడలి వద్ద బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దేశరాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి గెలుపొందిన సందర్భంగా శనివారం సాయంత్రం విజయోత్సవ సంబరాలు జరిపారు. అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పూలమాలలు వేశారు, జాతీయ రహదారిపై బిజెపి జెండాలు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. దిల్లీ శాసనసభ ఎన్నికలలో ఓటర్లు బిజెపికి 27 సంవత్సరాల తరువాత అధికారం కట్టబెట్టడంతో పార్టీ ఘన విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ మాజీ అధ్యక్షులు వి.హనుమాన్, నాయకులు గుండ్ల బాల్ రాజ్, కోటేశ్వరరావు, రామతీర్థ, విక్రాంత్రెడ్డి, మధుసూదన్ గౌడ్, వీరేశం, చంద్రశేఖర్, సి హెచ్ చంద్రకళ, ఆకుల పద్మ సిద్ది రాజ్, క్రిష్ణ యాదవ్, మమతశర్మ, అంజనేయులు, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అవుల సురంజన్ రెడ్డికి మాతృవియోగం




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అవుల సురంజన్ రెడ్డి తల్లి అండాలు (84) అనారోగ్యంతో శనివారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి హైదరాబాద్‌లోని సురంజన్ రెడ్డి నివాసానికి వెళ్లి. అండాలు భౌతికదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం అందించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓడపల్లి పుల్లయ్య. మాజీ ఎంపీటీసీలు మహ్మద్ జాకీర్, ఓడపల్లి రమాదేవి, రవీందర్... నాయకులు మహ్మద్ షబ్బీర్, స్వామి, చింత కుమార్, వెంకటేష్, బిళ్ళ రాంరెడ్డి, ఆవుల రాంరెడ్డి, పులిపంపుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.అంత్యక్రియలు పెద్దఎత్తున నిర్వహించబడగా. బంధుమిత్రులు, స్థానికులు, రాజకీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై అండాలు చివరి యాత్రలో పాల్గొన్నారు.

# మీ ఉపాధికి ఇబ్బంది రాకుండా చూస్తా..

హైదరాబాద్: మీ ఉపాధికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా తాను అండగా ఉంటానని నోటరీ, స్టాంప్ వెండర్లకు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌హామీ ఇచ్చారు. సికింద్రాబాద్ కోర్టు పరిసరాల్లో నోటరీ, టైపిస్ట్, స్టాంప్ వెండర్లుగా జీవనం సాగిస్తున్న వారు శుక్రవారం వెస్ట్ మారేడుపల్లిలో కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఎన్నో సంవత్సరాలుగా కోర్టు పరిసరాల్లోని ఫుట్‌పాత్‌లపై తాము ఇదే వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.అయితే, మూడు రోజుల్లో ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయాలని ట్రాఫిక్ పోలీసు అధికారులు తమకు నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఖాళీ చేస్తే తాము ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని 'మీ ఉపాధికి ఇబ్బంది కలగకుండా చూస్తా, మీకు అండగా ఉంటా' అని వారికి భరోసా ఇచ్చారు.



# బ్రహ్మానందంగారు నటించకపోతే ఈ సినిమా తీయలేం..



మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న రాబోతోంది. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు %=జం% నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మీడియాతో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే?నిర్మాత రాహుల్ యాదవ్ మాట్లాడుతూ.. 'బ్రహ్మానందం' టైటిల్ మాకు దొరకలేదు. 'బ్రహ్మా ఆనందం' అని చివరకు మార్చాను. మా టీంలోని కో డైరెక్టర్ వీరు ఆ టైటిల్‌ను డిజైన్ చేశారు. నా ప్రతీ సినిమాను సొంతంగానే నిర్మించాను. ఈ మూవీని కూడా నా బ్యానర్ మీదే సొంతంగానే తీశాను. ఎలాంటి కొలాబరేషన్ పెట్టుకోలేదు. తాత, మనవడు రిలేషన్, కథ నాకు బాగా నచ్చింది. మంచి ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. మా తాత కూడా నన్ను సక్సెస్ ఫుల్‌గా చూడాలని అనుకున్నారు.



కానీ మళ్లీ రావా టైంలోనే ఆయన స్వర్గస్తులయ్యారు. మా తాత గారికి నివాళిలా ఈ సినిమా ఉంటుందని కథకు ఓకే చెప్పా.

బ్రహ్మానందం అనే టైటిల్‌తోనే దర్శకుడు అప్రోచ్ అయ్యారు. బ్రహ్మానందం గారు నటించకపోతే ఈ సినిమా తీయలేం. అదే విషయాన్ని ఆయనకు కూడా చెప్పాం. కథ విన్న తరువాత బ్రహ్మానందం గారికి కూడా చాలా నచ్చింది. ఇంత వరకు ఆయన్ను చూడనటువంటి పాత్రల్లో, ఎమోషన్స్‌లో చూస్తారు. ప్రస్తుతం బ్రహ్మానందం గారు ఎక్కువగా సినిమాల్ని చేయడం లేదు. చాలా సెలెక్టివ్‌గా పాత్రల్ని ఎంచుకుంటున్నారు. రంగమార్తాండ చూశాక ఆడియెన్స్ బ్రహ్మానందం గారిని చూసే కోణం మారిపోయింది. కమెడియన్ అంటే కేవలం నవ్విస్తారనే ముద్ర వేస్తాం. కానీ బ్రహ్మానందం గారు అద్భుతమైన నటులు. ఈ కథ నచ్చి బ్రహ్మానందం గారు వెంటనే ఓకే చెప్పారు. హీరో పాత్ర కోసం చాలా మందిని ట్రై చేశాం. వెన్నెల కిషోర్ గారి పేరుని బ్రహ్మానందం గారు రికమండ్ చేశారు. ఆయనకు కూడా స్క్రిప్ట్ పంపాం. ఆయన స్క్రిప్ట్ చదువుకున్నారు. హీరో బ్రహ్మ కారెక్టర్ కాకుండా.. ఫ్రెండ్ కారెక్టర్ గిరి బాగుంటుంది చేస్తానని వెన్నెల కిషోర్ గారు అన్నారు. ఆ తరువాత రాజా గౌతమ్ గారి పేరు చర్చల్లోకి వచ్చింది. కానీ అతను చేస్తే బాగుంటుందా?అని నాలో అనుమానం కలిగింది. కానీ రాజాని కలిసిన తరువాత అభిప్రాయం మారింది. అతని షేక్ హ్యాండ్ ఇచ్చిన విధానం నాకు చాలా నచ్చింది అన్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందే ముగిసిన కెరీర్.



ఛాంపియన్స్ ట్రోఫీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ ఐసీసీ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. దీనికి ముందే, ఒక లెజెండరీ ఆటగాడి కెరీర్ ముగిసింది. శ్రీలంక స్టార్ బ్యాట్స్‌మన్ దిముత్ కరుణరత్నే కొన్ని రోజుల క్రితం రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను తన సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తన చివరి మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌లలో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. అయితే, అతని మొత్తం టెస్ట్ కెరీర్ అద్భుతంగా ఉంది. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన శ్రీలంక బ్యాట్స్‌మన్‌లలో కరుణరత్నే నాల్గవవాడు.చివరి టెస్ట్‌లో కరుణరత్నె ప్రదర్శన..

కరుణరత్నె టెస్ట్ కెరీర్ అద్భుతంగా ఉంది. అయితే, తన వీడ్కోలు మ్యాచ్‌లో అతను తనదైన ముద్ర వేయలేకపోయాడు. శ్రీలంక, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక మొదట బ్యాటింగ్ చేసి 257 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ 83 బంతులు ఎదుర్కొని 36 పరుగులు చేసి మూడు ఫోర్లు కొట్టాడు. అదే సమయంలో, శ్రీలంక రెండవ ఇన్నింగ్స్‌లో అతని కెరీర్ చివరి ఇన్నింగ్స్‌లో, అతను కేవలం ఒక ఫోర్ మాత్రమే కొట్టాడు. అతని బ్యాట్ 28 బంతుల్లో కేవలం 14 పరుగులు మాత్రమే చేసింది.

100 టెస్టులు ఆడిన 7వ క్రికెటర్ కరుణరత్నే.. దిముత్ కరుణరత్నే తన కెరీర్‌లో 100వ, చివరి టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నాడు. అతను 100 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన 7వ శ్రీలంక ఆటగాడు. అతని కంటే ముందు, సనత్ జయసూర్య, మహేళ జయవర్ధనే, కుమార్ సంగక్కర, ముత్తయ్య మురళీధరన్, చమిందా వాస్, ఏంజెలో మాథ్యూస్ వంటి దిగ్గజ ఆటగాళ్ళు ఈ ఘనతను సాధించారు. కరుణరత్నె టెస్ట్ కెరీర్ అతన్ని టెస్ట్ క్రికెట్ గొప్పవారిలో ఒకరిగా నిలిపింది. తన కెరీర్‌లో, దిముత్ 100 టెస్ట్ మ్యాచ్‌ల్లో 191 ఇన్నింగ్స్‌లలో 7222 పరుగులు సాధించాడు. 7 సార్లు అజేయంగా నిలిచాడు. అతని సగటు 39.4, స్ట్రైక్ రేట్ 51.5. టెస్టుల్లో 764 ఫోర్లు, 12 సిక్సర్లు బాదిన కరుణరత్నె 16 సెంచరీలు, 39 హాఫ్ సెంచరీలు సాధించాడు. అతని అత్యధిక స్కోరు 244 పరుగులు.50 వన్డేలు, టీ20లో అరంగేట్రం చేయలే.. కరుణరత్నే అత్యుత్తమ టెస్ట్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా లెక్కించబడ్డాడు. అయితే, అతను టీ20 క్రికెట్ ఆడలేదు. అదే సమయంలో, వన్డేల్లో అతని గణాంకాలు కూడా ప్రత్యేకంగా లేవు. తన కెరీర్‌లో, దిముత్ 50 వన్డేల్లో 46 ఇన్నింగ్స్‌లలో 1 సెంచరీ, 11 అర్ధ సెంచరీల సహాయంతో 1316 పరుగులు చేశాడు.

# టాప్ గేర్ లో దూసుకుపోతున్న ఆటో రిటైల్ మార్కెట్..

దేశమంతటా 26,500 డీలర్ షిప్ లతో ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) ఏర్పడింది. దీని అధ్యక్షుడు సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. జనవరిలో అన్ని రకాల విభాగాలలో పెరుగుదల నెలకొంది. టూ వీలర్స్, త్రీ వీలర్, ట్రాక్టర్, కమర్షియల్ వెహికల్స్ (సీవీ).. ఇలా ప్రతి వాహన వర్గం సానుకూల ధోరణి కనబరిచింది. వినియోగదారుల విశ్వాసం, స్థిరమైన మార్కెట్ పునరుద్ధరణకు ఇది నిదర్శనంగా నిలిచింది. గత నెలలో ప్యాసింజర్ వాహనాల రిటైల్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 16 శాతం పెరిగి 4,65,920 యూనిట్లకు చేరుకున్నాయి. వీటి డిమాండ్ బాగా పెరిగిందని చాలా మంది డీలర్లు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు గత నెలలో 15.2 లక్షల యూనిట్ల వద్ద కొనసాగాయి. గత సంవత్సరం ఇదే నెలలో 14.6 లక్షల యూనిట్లతో పోల్చితే నాలుగు శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీల ప్రాంతాల కన్నా పట్టణాల్లో వాహనాల కొనుగోళ్లలో స్వల్ప పెరుగుదల కనిపించింది. గతేడాదితో పోల్చితే నాలుగు నుంచి ఐదు శాతం ఎక్కువగా నమోదైంది. వాహనాల అమ్మకాలు పెరుగుదల వెనుక ఉన్న కారణాలను కూడా ఎఫ్ఏడీఏ ప్రతినిధులు వెల్లడించారు. కొత్త మోడల్ వాహనాల విడుదల, వివాహాల సీజన్, మెరుగైన ఫైనాన్సింగ్ వంటివి దీనికి కారణమని తెలిపారు. అయితే పెరుగుతున్న వడ్డీరేట్లు, గ్రామీణ ద్రవ్యత సవాళ్లు, మార్కెట్ అనిశ్చిత గురించి ఆందోళనలు ఇప్పటికీ ఉన్నాయన్నారు. కానీ మార్కెట్ పెరుగుతూ ఉండడంపై సంతోషం వ్యక్తం చేశారు. వాణిజ్య వాహనాల అమ్మకాలు గతేడాదితో పోల్చితే 8 శాతం పెరిగి 99,425 యూనిట్లకు చేరుకున్నాయి. ట్రాక్టర్ విక్రయాలు 5 శాతం పెరిగి 93,381కి చేరాయి. ఇక త్రీ వీలర్ రిటైల్ అమ్మకాలు ఏడు శాతం పెరిగి 1,07,033గా నమోదయ్యాయి. ఏది ఏమైనా నూతన సంవత్సరంలో ఆటోమొబైల్ మార్కెట్ కు మంచి శుభారంభం లభించింది.

# అత్యధిక ఫైబర్ కలిగిన 8 కూరగాయలు..!



ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు జీర్ణక్రియ, ప్రేగు ఆరోగ్యం కోసం చాలా బాగా ఉపయోగపడతాయి. ఈ ఎనిమిది అధిక ఫైబర్ కూరగాయలు జీవక్రియను పెంచుతాయి. అదేవిధంగా రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి. సమతుల్య, పోషకమైన ఆహారానికి సహకరిస్తాయి. అత్యధిక ఫైబర్ కంటెంట్ కలిగిన 8 కూరగాయలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.బ్రోకలీపోషకాలు అధికంగా ఉండే కూరగాయ బ్రోకలీ. ఇది జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. వాపును తగ్గిస్తుంది. బ్రోకలీ అధిక ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్‌తో బరువు నిర్వహణకు సహాయపడుతుంది. 100గ్రా బ్రోకలీలో 2.6గ్రా ఫైబర్ ఉ ంటుంది.క్యారెట్లుజిఫైబర్ సమృద్ధిగా ఉండే క్యారెట్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ప్రేగు కదలికలను నియంత్రిస్తాయి. క్యారెట్లు బీటా కెరోటిన్‌తో దృష్టిని మెరుగుపరుస్తాయి. మొత్తం గట్ ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని సమర్థిస్తాయి. 100గ్రా క్యారెట్ లో 2.8గ్రా ఫైబర్ ఉంటుంది.బచ్చలికూరఫైబర్ అధికంగా ఉండే ఆకుకూర బచ్చలికూర. ఇది జీర్ణక్రియను నియంత్రిస్తుంది. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మొత్తం ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్‌లను అందిస్తుంది. 100గ్రా బచ్చలికూరలో 2.2గ్రా ఫైబర్ ఉంటుంది.చిలగడదుంపలుపీచు అధికంగా ఉన్న చిలగడదుంపలు గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. జీర్ణక్రియను నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. మెరుగైన రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యానికి విటమిన్ ఎ, పొటాషియం, యాంటీఆక్సిడెంట్‌లను అందిస్తాయి. 100గ్రా చిలగడదుంపలలో 3గ్రా ఫైబర్ ఉంటుంది.కాలీఫ్లవర్జిఫైబర్-రిచ్, తక్కువ కేలరీల కూరగాయ కాలీఫ్లవర్. ఇది జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది. బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మెరుగైన రోగనిరోధక శక్తి కోసం విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి అవసరమైన పోషకాలను అందిస్తుంది. 100గ్రా కాలీఫ్లవర్ లో 2గ్రా ఫైబర్ ఉంటుంది.ఆర్టిచోక్‌లుఅత్యధిక ఫైబర్ కలిగిన కూరగాయలలో ఒకటి ఆర్టిచోక్‌లు. ఇవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. లివర్ పనితీరుకు సహకరిస్తాయి. శరీర ఆరోగ్యం కోసం అవసరమైన యాంటీఆక్సిడెంట్‌లను అందిస్తాయి. 100గ్రా ఆర్టిచోక్ లో 5.4గ్రా ఫైబర్ ఉంటుంది.బ్రస్సెల్స్ మొలకలు ఫైబర్‌తో నిండిన బ్రస్సెల్స్ మొలకలు జీర్ణక్రియకు సహాయపడి ఉబ్బరం తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యానికి సహకరిస్తాయి. కడుపులో మంటను ఎదుర్కోవడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉంటాయి. 100గ్రా బ్రస్సెల్స్ మొలకలలో 3.8గ్రా ఫైబర్ ఉంటుంది.పచ్చి బఠానీలుపీచు, మొక్కల ప్రొటీన్లు అధికంగా ఉండే పచ్చి బఠానీలు జీర్ణక్రియకు సహాయపడతాయి. రక్తంలో చక్కెరను సాధారణ స్థితిలో ఉంచుతాయి. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. సమతుల్య ఆహారంలో అద్భుతమైన అదనంగా నిలిచే అవసరమైన పోషకాలను అందిస్తాయి. 100గ్రా పచ్చి బఠానీలలో 5.7గ్రా ఫైబర్ ఉంటుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..